# మాకు న్యాయం చేయండి

➤ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు వంటావార్పు.. ➤న్యాయపోరాటానికి దిగిన బాధితులు..

➤నష్టపరిహారం కోసం నెలలుగా ఎదురుచూపు.. ➤పోలీస్ స్టేషన్ లో తమకు న్యాయం జరగలేదని ఆవేదన.

➤మృతుడి భార్య సహా ఇద్దరు పిల్లలు కుటుంబ సభ్యులతో మౌన పోరాటానికి దిగిన వైనం


మృతుడి ఫైల్ ఫోటో



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 07,తరంగాలు :** ఇసుక ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బాదిత కుటుంబ సభ్యులకు చెల్లిస్తానన్న నష్టపరిహారం చెల్లించకపోవడంతో ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు మృతుని కుటుంబ సభ్యులు బైఠాయించి మౌన పోరాటానికి దిగిన ఘటన వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన ఇటికాల రవి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ యజమాని కరీమ్ వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అయితే గత కొన్ని నెలల క్రితం ఇసుక ట్రాక్టర్ ప్రమాదంలో ఇటికాల రవి మృతి చెందాడు. దింతో ఇరు వర్గాల పెద్ద మనుషుల సమక్షంలో ఇసుక ట్రాక్టర్ యజమాని కరీమ్ మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందం ప్రకారం దహన సంస్కారాలకు మరియు పదవరోజు పెద్దకర్మ కార్యక్రమానికి కొంత నష్టపరిహారాన్ని అందజేశాడు. మిగిలిన నష్ట పరిహారం చెల్లించడానికి





మరికొంత సమయం కావాలని పెద్ద మనుషుల సమక్షంలో బాండ్ పేపర్ రాసి ఇచ్చాడు. ట్రాక్టర్ యజమాని ఇచ్చిన సమయం దాటిపోయినప్పటికీ ఎన్నిసార్లు అడిగిన నష్టపరిహారం చెల్లించకపోవడంతో విసిగెత్తిన బాధితులు వర్ధన్నపేట పోలీసులను ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్లో కూడా బాధితులకు న్యాయం జరగకపోవడంతో చేసేదేమీ లేక బాధిత కుటుంబ సభ్యులు ట్రాక్టర్ యజమాని ఇంటి ముందు బైఠాయించి మౌన పోరాటానికి దిగి వంటావార్పు చేపట్టారు. దీంతో ట్రాక్టర్ యజమాని ముఖం చాటేసి పరారయ్యాడు. పైగా పోలీసులకు పదేపదే ఫోన్లు చేసి తన ఇంటి వద్ద రాద్దాంతం చేస్తున్న వారిని ఇంటి వద్ద నుండి పంపించాలని పోలీసులతో మొర పెట్టుకోవడంతో.. పోలీసులు చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళనను స్వయంగా పోలీసులు విరమింప చేశారు. పైగా బాధితులకు న్యాయం చేస్తామని చెప్పడంతో బాధితులు ఆందోళన విరమింప చేసి వెళ్లిపోయారు.


మృతుడి ఫైల్ ఫోటో